నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 01 ఏప్రిల్ 2024 | పేజీలు 9

### మైనార్టీల పక్షపాతిగా

# జగన్ ప్రభుత్వం

### నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మైనార్టీలకు పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిచిందని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైపుల్లా బెగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియాజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్ లు స్పష్టం చేశారు. నగరంలోని కొవ్వూరు నగర్ లోని నిమ్రా మసీదులో ఆదివారం మధ్యాహ్నం ముస్లిం మైనార్టీల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లింలకు పెద్దపీట వేశారని తెలిపారు. అనంతపురం జిల్లాలో ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించి వారిని రాజకీయంగా ఎదిగేందుకు ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. అనంతపురం నగరానికి చెందిన ముస్లిం మైనార్టీలకు రాజకీయంగా అవకాశాలను మెరుగుపరిచారని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాల్సిన

మిగతా 2లో

### బిజెపి అధిష్టానంపై

# ఇంకా నాకు నమ్మకం ఉంది

### లేదంటే ప్రజల ఆశీస్సులతోనే గెలిచి తీరుతా



### కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో గోనుగుంట్ల

**ధర్మవరం మేజర్ న్యూస్ :**
బిజెపి అధిష్టానం ధర్మవరం సీటుపై పునరాలోచిస్తామని చెప్పారని ఇంకా కొద్ది రోజులు ఇద్దామని లేదంటే మళ్లీ మీ అందరితో సమావేశం నిర్వహించి తగిన నిర్ణయం తీసుకుందామని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.నా ప్రాణం ఉన్నంత వరకు అధికారం ఉన్నా లేకున్నా ధర్మవరం ప్రజలకోసమే వుంటా వారికి అండగా నిలబడుతా,వచ్చే ఎన్నికల్లో ప్రజలందరి ఆశీస్సులతో బరిలో నిలబడతా, అధిష్టానంకి అన్ని వివరించా ధర్మవరం నియోజకవర్గంలో జరుగుచున్న వెన్నుపోటు రాజకీయాల గురించి, వారి కుమ్మక్కు రాజకీయాలు గురించి, అధిష్టానం పునరాలోసిస్తుందని ఆశీస్తున్న లేని పక్షంలో ధర్మవరం లో ప్రజలు కార్యకర్తల అభిష్టం మేరకు ఎన్నికల బరిలో వుంటా. ప్రజలందరి అశీస్సులతో ఎమ్మెల్యే గెలిచి తీరుతానని స్పష్టం చేశారు.ఏ పార్టీ లో వున్నా ఆపార్టీ అభ్యున్నతి కి కృషి చేశా ధర్మవరం లో అభివృద్ధి నినాదం తో వెళ్ళా కానీ ఏనాడూ వెన్నుపోటు, కుట్ర రాజకీయాలు ఫ్యాక్షన్ రాజకీయాలు చేయలేదన్నారు. ధర్మవరంలో కేతిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి ధర్మవరంలో అడుగుపెట్టడానికి ప్రధాన కారకులు ఎవరో మీ అందరికీ తెలిసిందే అన్నారు. తెలుగు దేశం పార్టీకి బీఫామ్ ఇచ్చిన కాంగ్రెస్లో ఉన్న కేతిరెడ్డి

మిగతా 02

### సేనాని మారినా

# లక్ష్యం ఒకటే !!



### మన త్యాగం వృధా కాకూడదు | పరిటాల శ్రీరామ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి నిరోధక పాలన.. అవినీతి, అరాచక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని అంతమొందించి, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు కూటమి ఏర్పడింది. పొత్తు ధర్మంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గం బిజెపికి కేటాయించడం జరిగిందని, ఈ పోరాటంలో సేనాని మారిన లక్ష్యం ఒకటేనని పరిటాల శ్రీరామ్ ఉద్ఘాటించారు.

ఆదివారం స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపంలో నిర్వహించిన మండల నాయకుల ప్రత్యేక సమావేశంలో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొ న్నారు. నియోజకవర్గంలో పార్టీ జెండా పట్టుకొనడానికి భయ పడే పరిస్థితి నుండి పార్టీ విజయం సాధిం చే స్థాయికి తీసుకొని రావడానికి నాయ కులు, కార్యకర్తలు ఎన్నో త్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలు వృధా కాని వ్వనన్నారు. పార్టీ ఆదేశాలకు కట్టుబడి మనపై ఉంచిన బాధ్య తను నెరవేర్చి బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ విజయానికి అందరూ ఐక్యంగా కృషి చేద్దాం అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇచ్చే టిడిపి నియోజకవర్గ చరిత్ర లోని ప్రథమంగా బిజీ వర్గానికి చెందిన సత్య కుమార్ అభ్యర్థిత్వా నికి మద్దతు తెలపడం జరిగిందన్నారు. మన పై నమ్మకంతో సత్య కుమార్ యాదవ్ ప్రథమంగా ధర్మవరం నియోజకవర్గంలో ఎన్నికల బరిలో నిలు స్తున్నారన్నారు. మన పై ఉంచిన నమ్మకం ఉమ్ము కాకుండా బీసీ సామాజ్య వర్గానికి చెందిన నాయకునికి ఘనవిజయం అంది ద్దామన్నారు. జాతీయ స్థాయి నాయకుడు మన అభ్యర్థిగా రావడం నియోజకవర్గా నికి ఎంతో మేలు చేస్తుందన్నారు. జాతీ యస్థాయిలో ధర్మవరం గురించి ప్రస్తుతం చర్చించుకుంటున్నారని రానున్న ఎన్నికల ఫలితాలతో ధర్మవరం నియోజవర్గ పేరు ఢిల్లీ స్థాయిలో మారు మ్రోగాలన్నారు. కేంద్రం లో అధికారం సాధించే బిజెపి పార్టీ కి తోడుగా కూటమి పెట్టుకోవడం జరిగిందని తద్వారా

మిగతా 03



# భగ్గుమన్న జనసేన..

- అనంత టికెట్ కేటాయించకపోవడం పై మండిపాటు..
- మనస్తాపంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన నాయకులు వీర మహిళలు..
- మా త్యాగాలకు విలువేదని పెదవి విరుపు...
- సర్ది చెప్పిన జిల్లా అధ్యక్షుడు వరుణ్.. పొత్తు ధర్మం పాటించాలని పిలుపు..
- అధినేత పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలుపుదాం...

04

### కార్యకర్తల సమావేశంలో పరిణితిని చాటుకున్న టి.సి.వరుణ్

అనంతపురం అర్బన్ నియోజకవర్గం చివరి నిమిషం వరకు జనసేన పార్టీకి కేటాయిస్తామని ఆఖరిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ప్రకటించడం పట్ల జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు బగ్గుమన్నారు.



# జోరుగా ప్రచార పర్వం

### సామాన్యుడిని.. ఆశీర్వదించండి.

### శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు.

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :**
నిరుపేద కుటుంబం నుంచి వచ్చి సామాన్య పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్ద బాధ్యత అప్పగించారని తనను గెలిపించాలని ఎం. వీరాంజనేయులు కోరారు. గార్లదిన్నె మండలం ముకుందాపురం, యర్రగుంట్ల, కేకే తాండ, కొట్టాలపల్లి, కామలాపురం గ్రామాల్లో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబులేసు, మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులుతో

మిగతా 04

### జగన్మోహన్‌రెడ్డి ముందు

# నీవెంత?

### పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఏమీ చేయలేకపోయింది నీవు ఏం చేస్తావ్ చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుమారుడు లోకేష్ రెడ్ బుక్ పేరుతో వైకాపా నేతలను అధికారులను బెదిరిస్తున్నాడని, సోనియాగాంధీ తమ నాయకుడిని ఏమీ చేయలేకపోయిందని మీరు ఎంత అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అధికారులను, ఓటర్లను, వాలంటీర్లను బెదిరిస్తు న్నాడని, మా పార్టీ అధికా రంలోకి వచ్చాక మీ సంగతి చూస్తాం రెడ్‌బుక్ లో రాసుకున్నాం అంటూ బెదిరిస్తున్నాడు అన్నారు. వచ్చే ఎన్నికలలో వైకాపా విజయం సాధించి అధికారం చేపడుతుందన్నారు. కోవిడ్ సమయం నుంచి ఇప్పటివరకు పింఛన్ దారులకు ఇంటికి వెళ్లి వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేస్తుండగా, వాలంటీర్లు రాజకీయం చేస్తారని భావించిన చంద్రబాబు నాయుడు నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయించి వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ లేకుండా చేశాడన్నారు. 14 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు

మిగతా 2లో



## తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేయండి

శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండల కేంద్రంలో యువ ఓటర్లు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు బామ్మర్ది రాజగోపాల్, అల్లుడు దేవినేని ధర్మతేజ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అభ్యర్థించారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్లుగా మోసం చేసి జాబ్ క్యాలెండర్ అని, ప్రతి ఏడాది డీఎస్సీ అని చెప్పి ఒక్క జాబ్ కూడా ఇవ్వకుండా దారుణంగా మోసం చేయడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ వచ్చిన 60 రోజుల్లోగా మెదటి సంతకమే డీఎస్సీ విడుదలపై చేస్తానని చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామిని నమ్మి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

### యాదవుల ఆత్మీయ సమావేశమును

## ఘనంగా నిర్వహిద్దాం

**అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్**



శెట్టూరు, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న యాదవ సంఘం సోదర, సోదరీమణులు, బంధువులు అందరూ ఐక్యమత్యంగా కలిసికట్టుగా నియోజకవర్గంలో జరగబోయే యాదవుల ఆత్మీయ సమావేశమును దిగ్విజయంగా నిర్వహిద్దామని అఖిల భారత యాదవ సంగం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆదివారం పలు మండలాల యాదవ కుల పెద్దలతో యాదవుల ఆత్మీయ సమావేశం గురించి చర్చించడం జరిగింది. నియోజకవర్గంలో జరగబోయే యాదవుల ఆత్మీయ సమావేశమునకు యాదవ సోదర సోదరీమణులందరూ విచ్చేసి ఐక్యమత్యం చాటుతూ ఆత్మీయ సమావేశంను విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు ఎక్స్ ఎంపీపీ చితప్ప, జిల్లా టిడిపి బీసీ సెల్ మాజి అధ్యక్షుడు నగేష్ యాదవ్, ఎక్స్ సర్పంచ్ వీరభద్రప్ప, నియోజకవర్గం లోని యాదవ కుల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి అధిష్టానం పై ఇంకా నాకు నమ్మకం ఉంది

మొదటి పేజీ తరువాయి

సూర్య ప్రతాపరెడ్డిని గెలిపిం చడం వల్ల తాడిపత్రి సంస్కృ తి ధర్మవరం చేరుకుంద న్నారు. అనంతరం 2009లో తనకు టికెట్ రానికుండా పరి టాల కుటుంబం కుట్రలు పన్నిందని దీంతో ఇండిపెం డెంట్గా నిలబడి 46వేలపైగా ఓట్లు సాధించానన్నారు. అప్పటినుంచి కార్యకర్తలకు వెన్నంటి ఉంటూ 2014లో విజయం సాధించానన్నారు. 2019లో కూడా పరిటాల కుటుంబం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తో కుమ్మక్కు కావడం వల్లనే తాను గెలవలేకపోయాను అన్నారు. ప్రస్తుతం రాప్తాడులో తల్లిని ధర్మవరంలో బావను గెలిపించుకోవాలని చూస్తున్నావ్ వల్లే తనకు టికెట్ దక్కనియకుండా కుట్రలకు తెర లేపారన్నారు. అధిష్టానం సూచన మేరకు మరో కొద్ది రోజులు ఉందామని అయినా స్పందించకపోతే ఏమి చేయాలన్న దానిపై మీ అందరితోనూ మరోసారి కలిసి చర్చించడం జరుగుతుందన్నారు. ఏది ఏమైనా ధర్మవరం ఎమ్మెల్యేగా తానే గెలుపు తనని ఆయన తన ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల అభిమానులు డిష్ రాజు, నారాయణస్వామి దేవేంద్ర నాథ్ రెడ్డి, చిలకం సూర్యనారాయణ రెడ్డి, తుంపర్తి పరమేష్, వీరనారప్ప, మార్కెట్ రహీం, చంద్ర, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



### వాలంటీర్ల సేవలు

# నిలిపివేయడం దుర్మార్గం

- పేదలకు అందించే పెన్షన్లు నిలుపుదల చేయడం దారుణం
- సిటిజన్స్ ఫర్ డెమాక్రసీ సంస్థ ముసుగులో చంద్రబాబు కుట్ర
- వాలంటీర్లను నియంత్రించడం అంటే ప్రజలను ఇబ్బందులు పెట్టడమే
- వృద్ధుల ఉసురు చంద్రబాబు కు కచ్చితంగా తగులుతుంది
- ఎన్నికల కమిషన్ తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి

**ఉరవకొండ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయిలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందిస్తున్న వలంటీర్ల సేవలు నిలుపుదల చేయడం దుర్మార్గమని ఉరవకొండ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వలంటీర్లపై ఎలక్షన్ కమిషన్ ఆంక్షలు టీడీపీ నేతల కుట్రలో భాగమేనని ఆయన వెల్లడించారు. ఉరవకొండ ఇందిరానగర్లో 'ఇంటింటికి మన విశ్వన్న' కార్యక్రమంలో భాగంగా ఆదివారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్తించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని, సంక్షేమాన్ని ఇలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్ల సేవలు నిలుపుదల చేసేందుకు కుట్రలు చేసిన చంద్రబాబు అండ్ కో పై ఆయన మండిపడ్డారు. ఐదేళ్లుగా నిరాటంకంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న నిలిపివేయడం దారుణమన్నారు. సిటిజన్స్ ఫర్ డెమాక్రసీ సంస్థ ముసుగులో చంద్రబాబు నిమ్మగడ్డ రమేష్ కుమార్ సాయంతో ఎన్నికల కమిషన్కు చంద్రబాబు ఫిర్యాదు చేయించారన్నారని ఆరోపించారు. వాలంటీర్లు అంటే చంద్రబాబు అండ్ కో కు భయం పట్టుకుందన్నారు. అందుకే ఈసీ కి తప్పుడు ఫిర్యాదులు చేయించారని వెల్లడించారు. వారి సామాజిక సేవల వల్ల తమకు పుట్టగతులు ఉండవనే భయంతోనే ఈ చర్యలకు పూనుకున్నారని విమర్శించారు. వారి వత్తిడికి తలొగ్గి వాలంటీర్లను సంక్షేమ పథకాలు పంపిణీ చేయకుండా ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవడం బాధాకరమ న్నారు. చంద్రబాబు తీరుతో రాష్ట్రంలో బలౌతున్నది వలంటీర్లు కాదని, అవ్వాతాతలు, వికలాంగులు, సంక్షేమ పథకాలు తీసుకుంటున్న లబ్ధిదారులని మాజీ ఎమ్మెల్యే అన్నారు. నిమ్మగడ్డ రమేష్ కుమార్ కూడా తన సామాజిక వర్గానికి లాభం చేకూర్చాలని మేధావుల ముసుగులో 64 లక్షల మంది పెన్షనర్ల నోట్లో మట్టికొట్టారన్నారు. వారి ఉసురు తెలుగుదేశం పార్టీకి తప్పక తగుతుందన్నారు. గతంలో కూడా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా పని చేసిన నిమ్మగడ్డ ప్రసాద్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒకవైపు వలంటీర్ల సేవలను రాష్ట్ర ప్రజలు అభినం దిస్తుంటే తెలుగుదేశం పార్టీ వారికి మాత్రం కడప మంట అన్నారు. దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న వలంటీర్లపై ఆంక్షలు సరికాదన్నారు. తెలుగుదేశం, నిమ్మగడ్డ కుట్రలను ప్రజలు అసహ్యించుకుంటు న్నారన్నారు. ఇప్పటికైనా ఈసీ తన నిర్ణయాన్ని పునరాలోచన చేసి వృద్ధులు, వికలాంగులకు అవస్థలు లేకుండా చూడాలని రేపట్నుంచి వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేసే విదంగా చూడాలని ఎన్నికల కమిషన్కు విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### జగన్మోహన్‌రెడ్డి ముందు

# నీవెంత?

మొదటి పేజీ తరువాయి

అధికారంలో ఉన్నప్పటికీ వినూత్నమైన ఆలోచన చేయకుండా, నేడు వాలంటరీ వ్యవస్థ ద్వారా జరుగుతున్న సేవలను అడ్డుకోవడం నీ స్థాయికి తగినది కాదన్నారు. చంద్రబాబు నాయుడు వాలంటీర్లు కడుపు కొడుతున్నాడని , ఒకటవ తేదీ పింఛన్లు ఇవ్వనీయకుండా చేసిన ఘనత మీకే దక్కుతుందన్నారు. ప్రశాంతంగా ఉన్న పుట్టపర్తి నియోజకవర్గం లోకి పల్లె రఘునాథ్ రెడ్డి వచ్చి అశాంతి లేపాడని, గ్రామాలలో కక్షలు లేపి వివాదాలను సృష్టించాడన్నారు. 2014 నుంచి 19 వరకు నియోజకవర్గంలో అనేకమంది వైకాపాల నాయకులు కార్యకర్తలపై కేసులు నమోదు చేయించాడన్నారు. నల్లమడ మండలంలోని కుటాలపల్లి లో వారం రోజుల క్రితం జరిగిన హత్య ఘటనలో ఇరు వర్గాలు తెలుగుదేశం పార్టీ వారేనని, వాటిని సైతం పల్లె రఘునాథ్ రెడ్డి రాజకీయంగా వాడుకున్నారన్నారు.

### మైనార్టీల పక్షపాతిగా

# జగన్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటును అందించాలని కోరారు. తమది ప్రజా పాలన ప్రభుత్వమని తెలియజేస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా ఇసాక్ కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్, జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కొర్రపాడు హుస్సేన్ పీరా, నాయకులు చింతకుంట మధు, ఏ వన్ రఫీ, నదీమ్ అహమ్మద్, శేక్షావలి, కేయం భాష, హబీబుల్లా, జావీద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



### ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

# జగనన్నతోనే సాధ్యం

**ఎమ్మెల్యేకేతిరెడ్డి పెద్దారెడ్డి**

తాడిపత్రి మేజర్ న్యూస్ :

ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామాంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో వైసిపి పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు విజయ్ కాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, హరీష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హామీలన్నీ అమలు చేశాకే జగన్మోహన్ రెడ్డి ఓట్లు అడగాలి

- మద్యపాన నిషేధం, సిపిఎస్ హామీలు ఏమయ్యాయి
- జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలి
- ఆంధ్రప్రదేశ్ ను రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారు
- విలేకరుల సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** అప్పటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ లను అమలు చేయక పోగా.. హామీలన్నీ అమలు చేసిన తర్వాతే మళ్ళీ ఓట్లు అడుగుతానని జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని, నేను మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆది వారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల సమ యంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వారంలోపు ఉద్యోగులకు సంబం ధించి సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, ఆహా మిని ఎంతవరకు నెరవే ర్చారు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. మహిళా ఓట్ల కోసం రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని ప్రకటిం చారని, ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికారం లోకి వచ్చాక మద్య పాన నిషేధం హామీ తుంగలో తొక్కారని మంది పడ్డారు. తాను వచ్చే ఎన్నికల్లో మద్య పాన నిషేధం అమలు చేసిన తర్వాత మహి ళలను ఓటు అడుగు తానని అప్పట్లో జగన్మోహన్ రెడ్డి చెప్పారని మహిళ లను సైతం జగన్మో హన్ రెడ్డి మోసం చేశారని, మళ్లీ నేడు ఏ ముఖం పెట్టుకొని మేమంతా సిద్ధం పేరు తో ఓట్లు అడిగేందుకు వస్తున్నా రని నిలదీ శారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడిని వర్తింప చేస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారం లోకి వచ్చాక, తల్లుల ను సైతం మోసం చేస్తూ ఆ మొత్తాన్ని 13500 కుదించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెంచమని అప్పట్లో జగన్మోహన్ రెడ్డి మాయమాటలు చెప్పి నేడు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీ ల పేరుతో మాయలేని భారాన్ని మోపారాన్ని ఆగ్రహం వ్యక్తం చేశా రు. నేడు జగన్మోహన్ రెడ్డి రైతుల బోరు మోటార్లకు విద్యుత్ మోటార్లు బిగించి రైతులను నట్టేట ముంచారని విమర్శిం చారు. గతంలో టిడిపి హయాంలో రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు చేయడం జరిగిందని, జగన్మో హన్ రెడ్డి ఇసుక మట్టి ఖనిజ సంపదను దోచేస్తూ వేల కోట్లు సంపాదించారన్నారు. నేడు సామాన్యులకు ఇసుక, మట్టి దొరకని పరిస్థితి నెలకొంద న్నారు. రాష్ట్రంలోని ఇసుకను పక్క రాష్ట్రంలోని గుత్తే దారుల ద్వారా దోపిడి కి పాల్పడుతు న్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం విక్రయిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు ఆరోపించారు. నాసిరక మద్యంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు పురందేశ్వరి కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి నాసిరకం మద్యం విక్రయాలపై అధ్య యనం చేయాలని సూచించడంతో ఫోర్ అండ్ సిక్స్ ల్యాబ్ దర్యాప్తులో నాసిరికం మద్య వికరేసినట్లు తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రం లో 10 ఎకరాలు భూములు కలిగిన రైతులకి సంక్షేమ పథకాలు అందని పరిస్థితి నెలకొందని, ఏమైనా జగన్మోహన్ రెడ్డి దృష్టిలో భూస్వా ముల కోటీశ్వరుల అంటూ నిలదీశారు. గత ఎన్నికల సమయం లో అసెంబ్లీ సాక్షిగా అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తామని, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల ను తెరపైకి తీసుకు వచ్చి రాష్ట్రాన్ని రాజధా ని లేని రాష్ట్రంగా మార్చేసా రంటూ విమర్శించారు. హామీలను అమలు చేశాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, కటిక ఖాదర్ భాష ఇతర నాయకులు పాల్గొ న్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజాభివృద్ధికి పునాది : జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్ పథకాలు ప్రజాభివృద్ధికి పునాది అంటూ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో ఆదివారం పర్యటించారు. షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ లో భాగంగా జనసే న నాయకులు శ్రీకాంత్ రెడ్డితో కలసి ప్రజలను పలకరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసు కుంటూ పార్టీ కార్యకర్తలతో కలిసి వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టో లో ఉన్నా సూపర్ సిక్స్ పథకాల ను ప్రజలకు వివరించారు.అలాగే అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు మేనిఫెస్టో ప్రకటించారని ప్రజలకు వివరించారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు,టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, జనసేన కార్యకర్తలు,జేసీ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్డీఏ సమిష్టి కృషితో టిడిపి విజయం తథ్యం

### చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం

### మెగా డీఎస్సీ కావాలంటే చంద్రబాబు రావాలి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ సమిష్ఠ కృషితోనే టిడిపి విజయం తథ్యం అని చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షమని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, మెగా డీఎస్సీ కావాలంటే చంద్రబాబు రావాలని, పయ్యావుల తనయుడు విక్రమ సింహ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అతని వెంట జిల్లా కార్యదర్శి మల్లికార్జున మండల కన్వీనర్ ప్రసాద్, పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, వెంకటాద్రి పల్లి సునీల్, విరుపాపల్లి రాధాకృష్ణ ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి, ఎలగల వంక సురేష్, రామ సాగరం శంకరప్ప, మాజీ ఎంపీటీసీ కెంచ రాముడు తదితరులు అతనితో కలిసి ప్రచారం నిర్వహించారు. ముందుగా విక్రం సింహ కు మండల నాయకులు పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికి అనంతరం ఇంటింటికి ప్రచారానికి వెళ్లడం జరిగింది. గత ఐదు సంవత్సరాల నుండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి అనేది శూన్యంగా మారిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నీ గెలిపిస్తే సూపర్ సిక్స్ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందిస్తామని కావున సీఎంగా చంద్రబాబును ఎమ్మెల్యేగా పయ్యాల కేశవ్ ను గెలిపించాలని కరపత్రాలు ఇస్తూ ప్రజలను ఓట్లు అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతాప్ నాయుడు, పురుషోత్తం, రమేష్, వెంకటేష్, నాగేంద్ర, అంజి, ధనంజయ, మారెన్న వీరయ్య, రామచంద్ర, మల్లికార్జున, మల్లి, భాస్కర్, వెంకటేశులు అలిమినేని హర్షవర్ధన్, వెంకటాద్రి పల్లి మాజీ సర్పంచులు వెంకటేశులు, రాసినేని తిమ్మనాయుడు, తమ్మినేని రాధాకృష్ణ, జగదీష్, నెట్టెం భాస్కర్ మాలపాటి వెంకటరమణ, వెంకటేశులు, నాగభూషణం, కోనాపురం జయరాములు, ధనంజయ, శశిభూషణ, వడ్డే నారాయణ స్వామి, రామ్మోహన్, నారాయణస్వామి, ధనంజయ, ఎర్రిస్వామి, బెలుగుప్ప మంగలి ధనంజయ, రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తిప్పేస్వామి, అంగడి శ్రీరాములు హరిజన గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఇంటింటికి పింఛన్లు పంచితే ఎవరికీ అభ్యంతరం లేదు

### ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటింటికి పింఛన్లు పంచే చర్యలను నిలువరిస్తూ ఆదేశాలు జారీ చేసిందని, ప్రభుత్వ ఉద్యోగులు వృద్ధులకు, వితంతువులకు, వారి ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తే ఎవరికి అభ్యంతరం లేదని, అధికార వైకాపా, తెదేపా ప్రతిపక్షాలపై నిందలు మోపడం సరైన విధానం కాదని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సూచించారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కేశవ్ పట్టణంలోని కుమ్మర వీధి, తలారి వీధి, ఉప్పర వీధి ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కేశవ్ విలేకరులతో మాట్లాడారు. వృద్ధులను సచివాలయాలకు పిలిపించి పింఛన్లు పంపిణీ చేసే కుట్రకు అధికార వైకాపా తెరలేపిందని, ఇలాంటి చర్యలు తెలుగుదేశం పార్టీపై బురద చల్లే ప్రయత్నంలో భాగమేనని విమర్శించారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామ పరిపాలన సాగిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇస్తే తెదేపా కి ఎలాంటి అభ్యంతరం లేదని గుర్తు చేశారు. అలాంటి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల యంత్రాంగాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**ఇంటింటికి కొళాయి పేరుతో దోపిడి :** తాగునీటి కుళాయిలు పాలకులకు ఆదాయ వనరులుగా మారాయని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి ఉచితంగా కొళాయి కనెక్షన్ మంజూరు చేస్తే, అధికార వైకాపా కేంద్ర ప్రభుత్వ పథకం పేరుతో ప్రజలను నిలువు దోపిడి చేసిందని ఆయన విమర్శించారు. రెండేళ్ల కాలంగా ఒక్కొక్క కుళాయి మంజూరుకు రూ. 5వేల నుంచి రూ. 10వేల వసూళ్లకు పాల్పడినట్లు గుర్తు చేశారు. ఈ విధంగా ఉచిత కుళాయిల పేరుతో వసూలు చేసిన డబ్బులు ఖజానాలో ఎంతవరకు ఉన్నాయో తెలపాలన్నారు. గతంలో రూ. 5వేలు డిపాజిట్ చెల్లించిన అనంతరం రసీదు ఇస్తే గతంలో కొళాయి కనెక్షన్ మంజూరు చేసే వేసులుబాటు ఉండేదని తెలిపారు. అలాంటి ప్రజల కష్టార్జితాన్ని పోగుచేసి రూ. 5కోట్ల నిధులు భవిష్యత్తు అవసరాలకు డిపాజిట్ గా ఉంచినట్లు పేర్కొన్నారు. జమ చేసిన రూ. 5కోట్ల డిపాజిట్ నిధులను జిల్లా కేంద్రం అనంతపురం గుత్తేదారులకు కాంట్రాక్టు బిల్లులు కింద చెల్లింపులు చేయడం ప్రజలను మోసగించడమేనని దుయ్యబట్టారు. అదేవిధంగా ఉరవకొండ సాగునీటి ఇబ్బందులకు కారణం ఎవరో అధికార వైకాపా నాయకులు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సేనాని మారినా లక్ష్యం ఒకటే !!

మొదటి పేజీ తరువాయి

డబల్ ఇంజన్ స్కీం ద్వారా రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుం దన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, కృషిచేసి తనకు అండగా నిలిచిన కార్యకర్తలను ఎన్నటికీ మరువనని పదవి ఉన్నా లేకపో యినా భవిష్యత్తులో అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన అండగా నిలు స్తాను అన్నారు. గత నాలుగు సంవత్సరా లుగా తెలుగుదేశం పార్టీ గుర్తును ప్రజల లోకి విరివిగా తీసుకొని వెళ్లడం జరిగిందని ప్రస్తుత పరిస్థితుల్లో సైకిల్ గుర్తుకు బదులు బిజెపి కమలం గుర్తు వచ్చిందని దానిని ప్రజలలోకి విరివిగా తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే గతంలో ఇచ్చిన హామీ లు మాట తప్పే ప్రసక్తే లేదన్నారు. ఎవరెన్ని రకాలుగా ప్రలోభ పెట్టిన, బెదిరించిన, లొంగకుండా ఐక్యంగా నిలవాలన్నారు, బీసీ వర్గాలకు ప్రాధాన్య తెలుగుదేశం పార్టీ కూటమిలో భాగంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎన్నికల బరిలో నిలపడం జరిగిందని బీసీ లందరూ ఐక్యంగా ఆయన విజయానికి కృషి చేయాలని కోరారు. బిజెపితో పొత్తు వలన మైనా ర్టీలు ఎటువంటి ఆందో ళనలకు గురికావాల్సి న అవసరం లేదని మైనార్టీల హక్కుల భంగం కలగకుండా తాను అండగా ఉంటా నని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల సమ యం తక్కువగా ఉన్నం దున ప్రతి ఒక్కరూ మారిన సింబల్ ను ప్రజలలోకి తీసుకొని వెళ్లి సత్య కుమార్ యాదవ్ ఘన విజయా నికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్య దర్శి రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు మనోహర్, కనుమ చంద్ర, కృష్ణయ్య, గోపాల్ రెడ్డి, అస్వత్ రెడ్డి, వెంకట నాయుడు, తుమ్మల సూరి, తుమ్మల నాయుడు, సూర్య శేఖర రాజు, సంకేపల్లి రమేష్, రంగయ్య, గొడ్డుమర్రి మురళి, మహబూబ్ పీరా, రాధమ్మ, హేమ లత, జొన్నల కొత్తపల్లి జానీ, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ ఎన్నిక

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమాతూర్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం మీటింగ్ లో కొత్తగా ప్రెసిడెంట్‌ను ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెంట్‌గా లక్ష్మీ స్టూడియో లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా బాలాజీని ఎన్నుకోవడం జరిగింది.



### చంద్రబాబును ముఖ్యమంత్రిగా

# నిలబెడదాం : యశ్వంత్ చౌదరి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణ దుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మాస ముద్రం మండలం బుడిమేపల్లి, గుడిపల్లి, కన్నేపల్లి, ముద్దలాపురం గ్రామాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు మద్దతుగా అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి మరియు కుటుంబ సభ్యుల తో కలిసి తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. జనసేన నాయకులు రామంజి మరియు జనసైనికులు జనసేన పార్టీ తరపున పాల్గొన్నారు.

# నేటి నుంచి పదవ తరగతి మూల్యాంకనం..

**డీఈవో వరలక్ష్మి, ఏసీ గోవింద్ నాయక్ ఆదేశాలతో పటిష్ట ఏర్పాట్లు..**

**నేడు పరిశీలించనున్న ఆర్జెడి రాఘవరెడ్డి**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్చార్జి ఏసి, డిసిఇబి కార్యదర్శి పురుషోత్తం బాబు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు పదవ తరగతి మూల్యాంకనం అనంతపురం కె ఎస్ ఆర్ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. డి ఈ ఓ వరలక్ష్మి, ఏసీ గోవింద్ నాయక్ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు మూల్యాంకనం కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కేఎస్ఆర్ పాఠశాలలో సరిపడ బల్లలు, మట్టి కుండల్లో చల్లని మంచినీరు ఏర్పాటు చేయించడంతోపాటు గాలి వెలుతురు కోసం ఎల్ఇడి బల్బులు, టేబుల్ ఫ్యాన్లు అమర్చారు. మూల్యాంకనంలో భాగంగా ఏ ఈ లు, సి ఈ లు 830 మంది, స్పెషల్ అసిస్టెంట్లు 300 మంది, 12 మంది కోడింగ్ కోసం విధులు నిర్వర్తించనున్నారు. సోమవారం ప్రారంభం కానున్న మూల్యాంకన కార్యక్రమాన్ని ఆర్ జెడి రాఘవరెడ్డి పరిశీలిస్తారని ఇంచార్జ్ ఏసి, డి సి ఈ బి కార్యదర్శి పురుషోత్తం బాబు తెలిపారు.

# జోరుగా ప్రచార పర్వం

మొదటి పేజీ తరువాయి

కలసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. గ్రామాల్లోని పార్టీ శ్రేణులు శాలువాల తో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్దిని వివరిస్తూ, నిరుపేదను దీవించి "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను అందజేస్తూ అభ్యర్థించారు.





**వీరాంజనేయులు మాట్లాడుతూ..** దేశ చరిత్ర లో ఏ రాష్ట్రంలో లేని వలంటీర్ల వ్యవస్థతో మన రాష్ట్రం లో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించి అగ్రగామిగా నిలిచిందన్నారు. సీఎం జగనన్న పై కక్షతో పేదలను ఇబ్బంది పెట్టేలా చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. వలంటీర్లపై ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం వల్ల పెన్షన్ తీసుకునే అవ్వా, తాతలు, వికలాంగులు తీవ్రంగా ఇబ్బంది పడుతారని ఈసీ తన నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేశారు. జగనన్న పరిపాలనలో ఇంటి దగ్గరికి సంక్షేమ పథకాలు అందించడం వల్ల చంద్రబాబు నాయుడు ఓటమి భయంతో ఇలాంటి నీచ పనులకు పాల్పడుతున్నారన్నారు. పేదల ఉసురు తగులుతుందన్నారు. ఇలాంటి ఘాతకానికి తలపడుతున్న టిడిపికి ఓటు వేసే ప్రసక్తే లేదని ప్రజలు చెబుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో అసెంబ్లీ స్థానానికి తనకు, ఎంపీ అభ్యర్థి గా శంకర్ నారాయణ కు "ఫ్యాన్ " గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండలం కన్వీనర్ కానంపల్లి నరేంద్ర రెడ్డి, ఎంపీపీ వెంకట నారాయణ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న జనసేన..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

ఆదివారం స్థానిక సప్తగిరి సర్కిల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జనసేన నాయకులు వీరు మహిళలు తీవ్ర మనస్థాపనతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు దశాబ్దం కాలం పాటు పార్టీ కోసం కష్టపడి పనిచేసాం. ఎమ్మెల్యేగా వరుణ్ ను గెలిపించుకుంటే జనసేన బలపడుతుందని క్షేత్రస్థాయిలో కలియతిరిగాం.కుటుంబ పరంగా.. వ్యాపార పరంగా.. ఎంతో సమయాన్ని కేటాయించాం.. మా త్యాగాలకు విలువేదని ప్రశ్నించారు. ముఖ్యంగా వీర మహిళలు ఈ విషయమై మరింత ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలోనే బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన వరుణ్ కే టికెట్ కేటాయించకపోతే ఇక ఎవరికి కేటాయిస్తారని ప్రశ్నించారు. పొత్తుధర్మం అంటే పొత్తులో ఉన్న అన్ని పార్టీలు పాటించాలి కాని.. త్యాగాలు మనకు.. ఫలాలు వారికా అని నిలదీశారు. కలగజేసుకున్న జనసేన జిల్లా అధ్యక్షులు అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ మీ ఆవేదనను నేను అర్థం చేసుకోగలను. జనసేన పార్టీ బలోపేతానికి మీరు చేసిన కృషి మాటల్లో చెప్పలేనిది. ప్రస్తుతం జనసేన పార్టీ అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో ఇంత బలోపేతంగా ఉందంటే జన సైనికుల కష్టం.. వీర



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టిసి వరుణ్

మహిళల త్యాగం ఎంతో ఉంది. ఈరోజు టికెట్ రాలేదన్న ఆవేదన తనకు ఎంత ఉందో.. తనకు రాలేదన్న ఆక్రందన మీ కళ్ళల్లో కనిపించడం నన్ను మరింత కలచివేస్తోందన్నారు. అయినా... అధినేత పవన్ కళ్యాణ్ మనపైన ఉంచిన నమ్మకాన్ని నిలుపుదాం. పొత్తుధర్మం పాటిద్దామని కార్యకర్తల సమావేశంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి టి సి వరుణ్ కార్యకర్తల, నాయకుల వీర మహిళల ఆగ్రహాన్ని.. ఆవేదనను చెల్లార్చే ప్రయత్నం చేసి తనలోని పరిణితిని, అధినేత మాట పట్ల తనకున్న చిత్తశుద్ధిని ప్రస్ఫుటం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నగర కమిటీ సభ్యులు, నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు గోపికృష్ణ



నూతనంగా ఎన్నికైన నగర జాయింట్ కార్యదర్శి సుధాకర్‌ను సన్మానిస్తున్న ముఖ్య అతిథులు

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం నగర జాయింట్ సెక్రెటరీగా కె.సుధాకర్

**ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి రామునాయక్‌కు గజమాలతో ఘనసన్మానం**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం నగర జాయింట్ సెక్రెటరీగా కే సుధాకర్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఎన్నికయ్యారు. ఆదివారం ఆర్ అండ్ బి బిల్డింగ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు బి గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్ లు కే సుధాకర్ ను అనంతపురం సిటీ జాయింట్ సెక్రటరీగా కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ మాట్లాడుతూ... ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాయింట్ సెక్రెటరీ సుధాకర్ మాట్లాడుతూ తనపై ప్రగాఢ విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్ప గించిన జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సుధాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అనంతపురం సిటీ అధ్యక్షులు మొహమద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఓబి రెడ్డి, ఆయుష్ కాంపౌండర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె సత్య ప్రసాద్ రావు, సుదర్శన్ రెడ్డి, శంకర్,మహేష్, నాగలత,శివ శంకరమ్మ, సుంకన్న, సోమశేఖర్, శ్రీనివాసులు, గంగా దేవి, ఇంద్రావతి, కోమల, సునీల్, కిషోర్ పాల్గొన్నారు.



# దొంగలు దోచుకున్న ఇంటిని డాగ్ స్క్వాడ్‌తో విచారణ చేపట్టిన డీఎస్పీ శ్రీనివాసులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం కనేకల్ క్రాస్ ఫామ్ హౌస్ నందు తిప్పారెడ్డి అని రైతు కాపురం ఉంటున్నాడు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తిప్పారెడ్డి ఫామ్ హౌస్ కి వచ్చి నాటు పిస్తలుతో బెదిరించి సుమారు 10 తులాలు బంగారు, 40 వేలు నగదు దోచుకెళ్ళినట్లు బాధితుడు తిప్పారెడ్డి తెలిపారు. సంఘటన స్థలానికి ఆదివారం డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ రప్పించి విచారం చేపట్టాడు. సందర్భంగా బాధితుడు తిప్పారెడ్డి మాట్లాడుతూ శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నాటు పిస్తోలు కొడవలతో ఇంటికి వచ్చి బెదిరించి డబ్బు నగదు తీసుకొని మమ్మల్ని అందరినీ ఒక రూమ్ లోకి పంపి బయట తాళం పెట్టి వెళ్లిపోయారు అన్నారు. వెనకాల కిటికీ తలుపుదార కేకలు పెట్టడంతో దూరంలో ఉన్న కొట్టం వాళ్ళు వచ్చి తలుపు తీయడంతో బయటికి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాను అన్నారు.



# యథేచ్ఛగా ప్రొటెక్షన్ మట్టి తరలింపు

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలో ఏదేర్చగా హెచ్ ఎల్ సి కెనాల్ పై ఏర్పాటు చేసిన ప్రొటెక్షన్ మట్టిని జెసిబి లు ట్రాక్టర్ల ద్వారా కరకముక్కల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు యదేచ్ఛగా తరలిస్తున్నారు. తమను ఏ అధికారి ఆపలేడంటూ ఎలక్షన్ కోడ్ ఇన్ సైతం లెక్కచేయకుండా కాలువపై ఉన్న మట్టిని యదేచ్ఛగా తరలిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు కావడంతో లస్కర్లు ఇరిగేషన్ అధికారుల సైతం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి వారే యదేచ్ఛగా మట్టి తరలిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అంటూ గ్రామస్తులు చెప్పుకొచ్చారు. అధికారులు సైతం అటువైపు వెళ్లడానికి ముగ్గు చూపడం లేదు దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా .కాలువ పక్కన ఉన్న రైతులు మరియు గ్రామస్తులు పేర్కొంటున్నారు రాత్రి సమయాల్లో కాలువపై ప్రయాణించే సమయంలో ప్రొటెక్షన్ కోసం వేసిన మట్టిని తరలించడం వల్ల జరగరాని ప్రమాదం ఏదన్న జరుగుతే ఆపై బాధ్యత ఎవరిది అంటూ గ్రామస్తులు తెలియజేశారు. కాలువలు దోగి ఇరువైపులా మట్టి కుప్పలు వేసుకుంటూ .వెళ్లిన కాలువ అధికారులకు ప్రస్తుతం అక్కడికి వెళ్లి చూడగా మొత్తం చదును చేసి కుప్పలన్నీ మాయమైతూ పోతున్నాయంటూగ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



## కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ సమక్షంలో పలువురు వైసీపీలో చేరిక

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని టీ. సదుం గ్రామ సర్పంచ్ భర్త చిన్నప రెడ్డి, గౌస్ పీర్ ఉప సర్పంచ్ నజీర్ ధ్వర్యంలో ఆదివారం కదిరి పట్టణంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహమ్మద్ సమక్షంలో టి. సదుం గ్రామానికి చెందిన 30 కుటుంబలు వైస్సా ర్సీపీలోకి చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి సాద రంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో రియాజ్ ఖాన్, రకంతుల్లా, ఖాలం దర్, ఖలేజా, మస్తాన్, ఖాసీమ్ పీరా, అబ్బాష్, ఖాసీం, ఇంతియాజ్, సాదిక్ ఖాలం దర్, బాబా, నూర్, ఖాజా, భాషిర్, మాబు, ఆరీఫ్, వాసిమ్, ఖాదర్ వలి, షేక్షా, నాసరుద్దిన్, ముబారక్, బాబ్జాన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, యం. శేఖర్ రెడ్డి, రెడ్డి పీరా, నాయకు లు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రఘు సైనిక్ స్కూల్ ప్రభంజనం



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఈ సంవత్సరం జనవరి 20 తేదీన జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలు ఆది వా రం వెలువడ్డాయి. అందులో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. కె. క్రిశాంక్, ఆయు ష్మాన్ జా. అనంతపురం అర్బన్ విభాగం లో ఉ న్న రెండు సీట్లను కైవసం చేసుకున్నా రు. వీరు సైనిక్ స్కూల్లో కూడా సీట్లు సాధించారని పాఠశాల డైరెక్టర్ రఘు తెలిపారు.

## సొంతగూటికి కాకర్ల బ్రదర్స్

### – అధికమెజారిటీతో జేసి అస్మిత్ రెడ్డిని గెలిపించుకుంటాం: కాకర్ల బ్రదర్స్



తాడిపత్రి మేజర్ న్యూస్: కాకర్ల బ్రదర్స్ వైసీపీని వీడి టిడిపిలో ఆదివారం సొంతగూటికి చేరారు. తాడిపత్రి పట్టణంలోని జెడ్. న్ ఫంక్షన్ హాల్ నందు కాకర్ల బ్రదర్స్ విందు ఏర్పాటు చేశారు. విందు కు దాదాపు 6వేల మంది కార్యకర్తల హాజరయ్యారు. విందు అనంతరం ర్యాలీతో బాణా సంచాలు పేల్చుకుంటూ, జై జెసి అంటూ నినాదాలు చేస్తూ జెసి నివాసం వద్దకు కాకర్ల బ్రదర్స్ చేరుకున్నారు. జేసీ నివాసంలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి టిడిపి శాలువాతో సగర్వంగా ఆహ్వానించారు. అనంతరం కాకర్ల వర్గాన్ని టిడిపి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కాకర్ల బ్రదర్స్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో



మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్క్రాప్ పై చేసిన వ్యాఖ్యలను కాకర్ల బ్రదర్స్ తిప్పి కొట్టారు. ఎవరు స్క్రాప్ అనేది మరో 50 రోజులలో తెలుస్తానని అన్నారు. గతంలో ఎవరు డబ్బులకు అమ్ముడు పోయారో ఆధారాలతో సహా బయట పెడతానని అన్నారు. ఏది ఏమైనా తెలుగు దేశం పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం తమ సాయి శక్తుల మేరకు కృషి చేస్తామని తెలిపారు.

## రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించే సారథి చంద్రబాబు

### – హిందూపురం పార్లమెంటు టిడిపి, బిజెపి, జనసేన అభ్యర్థి బికే పార్థసారథి



పెనుకొండ, మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి లో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు తనను తాను డ్రైవర్ గా అభివర్ణించారు. ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్ ని తాను అని చెప్పారని హిందూపురం పార్లమెంటు టిడిపి, బిజేపి, జనసేన అభ్యర్థి బికే పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో మనం అండగా ప్రజలందరూ అండగా నిలవాలని, తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయింది. అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్ తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయింది. జగన్ రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయి. మన అందరి కోసం దార్శనికుడు చంద్రబాబు నాయుడు ఉన్నారు. ప్రజలందరి కోసం నిలబడే నాయకుడు చంద్రాబాబు నాయుడు అని, మిమ్మల్ని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారన్నారు. యువతకు భవితకు బాబు హామీ ఇస్తున్నారు. యువత భవిత మన బాబు బాధ్యత యువతా చంద్రబాబు నాయుడుతో కలిసి రావాలని, భవిష్యత్ ప్రయాణాన్ని తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందన్నారు. మన సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి బాబు డ్రైవర్, మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు, మీ జీవన ప్రయాణం లోను మీ చంద్రన్నే మీకు డ్రైవర్, మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా సాధికారత వైపు శరవేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబు నాయుడుదే అన్నారు. రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నా రాష్ట్ర భవిష్యత్ ప్రయాణానికి అనుభవం ఉన్న డ్రైవర్ గా మారి అభివృద్ధి వైపు మిమ్మల్ని తీసుకువెళతా అని మాట ఇస్తున్నా అని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు.

## ఎమ్మెల్యేగా గెలిపించండి మీ సేవ చేస్తా : ఈరలక్కప్ప



అగళి మేజర్ న్యూస్: ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి బెంగళూరులోని మడకశిర నియోజకవర్గం మా ప్రాంత వాసుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మడకశిర వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్క ప్ప తెలిపారు బుధవారం కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో మడకశిర నియోజకవర్గం ప్రాంత వాసుల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పేద కుటుంబం నుంచి వచ్చానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మడకశిర నియోజక వర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి గా నన్ను నిలబెట్టారని, మీరందరూ నన్ను అసెంబ్లీకి పంపిస్తే మడకశిర నియోజకవర్గానికి హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు అందించి మడకశిర ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తానని, బెంగళూరులో మా ప్రాంత వాసులకు ఉపాధి కల్పించేందుకు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో చర్చించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో మడకశిర నియోజక వర్గ పార్టీ పరిశీలకులు పోకుల అశోక్ కుమార్, మాజీ మంత్రి హెచ్ బి నరసే గౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగేగౌడ్, హ లుకూరు కాంత రాజు, జడ్పిటిసి అనంతరాజు, జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, డాక్టర్ఎశివప్రసాద్ , మడకశిర నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్ఆర్సిపి కన్వీనర్లు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వలస ఓటర్ల సమస్యలు పరిష్కరించండి..

### – పార్టీ పరిశీలకులు అశోక్ కుమార్, ప్రతాపరెడ్డి – రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి



మడకశిర మేజర్ న్యూస్ : ప్రస్తుతం జరుగుబోయే ఎన్ని కల్లో వలస ఓటర్లే విజయ అవకాశాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటున్న నేపథ్యంలో వారందరిని తప్పకుండా వారం రోజులు ముందుగానే స్వగ్రామాలకు గ్రామాలకు చేరుకొని వైకాపా విజయానికి కృషి చేయాలని కర్నాటకలోని వాసముం టున్న వైకాపా వలస ఓటర్లను బెంగళూరు నగరం లో పార్టీ పరిశీలకులు అశోక్ కుమార్ , ప్రతాపరెడ్డిలు కోరారు . వలస ఓటర్ల కోసం కర్నాటక రాజధాని బెంగ ళూరు నగర కేంద్రంలో ఆదివారం వైకాపా పార్టీ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమావేశంనిర్వహించారు .ఈ సందర్భంగా అనేకమంది వైకాపా అతిరథనేతలు పాల్గొని వైకాపా పార్టీ అభ్యర్థి ఈర లక్కప్పను, హిందూపు రం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు పిలు పిచ్చారు.

బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమాన్ని గడప ముంగిట అందించిన చరిత్ర ఒక్క ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి చెందు తుందని కావున ప్రజలు తిరిగి ముఖ్యమంత్రిగా జగ న్మోహన్ రెడ్డిని గెలిపించా ల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. అజెండా లేని పార్టీలు జతక ట్టి ప్రజల్ని మభ్య పెట్టడానికి మీ ముందుకు వస్తున్నారు వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పకపోతే భవిష్యత్తులో పేదవాడి స్వతం త్రాన్ని కూడా కాలరాస్తారని వారు విమర్శిం చారు. మాజీ మంత్రి హెచ్ బి నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి శివకుమార్, గోవర్ధన్ రెడ్డి తదితరులు ప్రసంగిస్తూ వలస ఓటర్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈరలక్కప్పను మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

### సరిహద్దు వలస ఓటర్లకు సేవలందించడానికి ఓ ప్రతినిధిని ఏర్పాటు చేయండి..

### – రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి

కర్ణాటక రాజధాని బెంగళూ రులో ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలకు చెందిన వలస ఓటర్లు అధిక స్థాయిలో ఉన్నారని వారి సమస్యలు పరిష్కరించడానికి ఒక ప్రతినిధిని ఏర్పాటు చేయా లని ఈ విషయాన్ని మంత్రి పెద్దరెడ్డి దృష్టికి, పార్టీ పరిశీ లకు తీసుకెళ్లి పరిష్కరిం చాలని ఆయన కోరారు. సరిహద్దు ప్రాంతాలైన మడకశిర హిందూపురం , తదితర ప్రాంతాలతో పాటు చిత్తూరు సరిహద్దు ప్రాంతవాసులు కూడా ఇక్కడ నివాసం ఉన్న నేపథ్యంలో వారందరి సహకారాన్ని నిరం తరం పొందడం కోసం ప్రతిని ధిని ఏర్పాటు చేసి వారికి ఇక్కడ సహాయ సహకారాలు అందించే విధంగా చేయూతను అందించాలని ఆయన కోరారు.

# మైనార్టీలకు అండగా..పరిటాల శ్రీరామ్ ఉంటాడు

**-మోడీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది**

**-4న సత్యకుమార్ వస్తున్న సందర్భంగా స్వాగతం పలకడానికి భారీ ఎత్తున ముస్లింలు తరలి రావాలి**

**-ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి నుంచి ధర్మవరం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సత్య కుమార్ నీ మంచి మెజార్టీతో గెలిపిద్దామని పరిటాల శ్రీరామ్ మైనార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ధర్మవరం పట్టణ తెలుగుదేపార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ సోదర, సోదరీమణులందరితో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ ముస్లిం మైనార్టీ నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ముస్లిం మైనార్టీ కుటుంబానికి పరిటాల శ్రీరామ్ అండగా ఉంటాడని ఎన్డీఏ కూటమి నుండి పోటీ చేస్తున్న సత్యకుమార్ ను ముస్లిం మైనార్టీ సోదరులందరూ ఆదరించేలా ప్రతి ముస్లిం సోదరుడు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ కుల మతాలకు అతీతంగా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నారని, ముఖ్యంగా ముస్లిం మైనార్టీలకు కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిని ప్రతి ముస్లిం మైనార్టీ కుటుంబానికి వివరించి ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న సత్య కుమార్ ను గెలిపించడంలో ముస్లిం మైనార్టీలు అత్యంత కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నాగూర్ సేన్, రవూఫ్, అత్తర్ రహీం రాళ్ల పల్లి షరీఫ్, బిబి, ప్యారి మా తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ యోగాతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బ్రెయిన్ యోగాతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం కలదని యోగా గురువు శ్రీధర్ గురూజీ బ్రెయిన్ యోగ గురువు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య కొత్త సత్రములో గ్లోబల్ బ్రెయిన్ యోగ శిక్షణా తరగతులను రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఈ బ్రెయిన్ యోగ వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మెదడు చురుకుగా పనిచేస్తుందని, చదివిన ప్రతి విషయము కచ్చితంగా గుర్తుండేలా చేస్తుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలన్న, చక్కటి ఏకాగ్రత కూడా ఉంటుందని తెలిపారు. అపారమైన జ్ఞాపకశక్తి మొదలుపెట్టిన పనిని చక్కగా పూర్తి చేయడం అలవాటు ఉందని తెలిపారు. కళ్ళు మూసుకొని రాయడం, చదవడం అభ్యసన జరుగుతుందని తెలిపారు. ఉన్నదానితో తృప్తి చెందడం, ఓర్పు సహనముతో ఉండడం, చక్కటి శారీరక రక్షణ వ్యవస్థ, దేనినైనా ఎదుర్కొనగలిగే సామర్థ్యం ఉంటుందని తెలిపారు. చక్కటి క్రమశిక్షణతో పాటు పరీక్షలలో చక్కటి మార్కులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని, అందరితో చక్కటి సంబంధ బాంధవ్యాలు కూడా ఉంటాయని, డబ్బు కానీ, వనరులు గాని సవ్యంగా ఉపయోగించుకునేలా అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ వీకే సుంకు హరిప్రసాద్, గొర్రె వెంకటేశు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెదేపా కూటమి అధికారంలోకొస్తే మహిళలకు మహర్దశ

**-తెదేపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా, జనసేన, భాజాపా కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మహిళా సాధికారత సాకారం అవుతుందని, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలు రానున్న ఎన్నికల్లో తెదేపా కూటమిని ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ కోరారు. బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదివారం సాయంత్రం తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఎమ్మెల్యే కేశవ్ పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణ వీధి, తలారి వీధి, లాలూ స్వామి గుడి వీధుల్లో ఇంటింటికి తిరిగి తెదేపా సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని రాజధాని రాష్ట్రంగా చేసి ప్రజల్లో అయోమయాన్ని సృష్టించినట్లు విమర్శించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలు ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని చెప్పారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెదేపా అని కేశవ్ గుర్తు చేశారు. రాజకీయాల కోసం కూటమి ఏర్పడలేదని, రాష్ట్ర అభివృద్ధి, రాజకీయ సాధికారత కోసం జనసేన, భాజపా లతో తెదేపా జత కట్టినట్లు ప్రజలకు వివరించారు. దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కేంద్ర సహకారం అవసరమని, భవిష్యత్తులో అన్ని రకాల అవసరాల కోసం ఎన్డీఏ కూటమితో ఎన్నికలకు వెళుతున్నట్లు తెలిపారు. తెదేపా, జనసేన, భాజపా పార్టీలను ఆశీర్వదించి, కూటమి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేశవ్ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ ఎంపిటిసి సుంకన్న, భగవాన్, లాయర్ శ్రీనివాసులు, దండా కృష్ణ ప్రసాద్, చెంగల నాగరాజు, ప్రతాప్, సోమశేఖర్, రమేష్, ఏళ్ల తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 25వ వార్షికోత్సవ వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్ట ణంలోని శివానగర్లో గల బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 25 వ వార్షికోత్సవ వేడుకలు కరెస్పాండెంట్ సీవీ శేషు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ గోపాల్ నాయక్, జబర్దస్త్ నెమలి రాజు పాల్గొని సంబరాల్లో ఒక కొత్త ఊపును అందించారు. ఈ సిల్వర్ జూబ్లీ కార్యక్రమం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నడిచిన వైనం అందరిని ఆకట్టుకుంది. 5000 మంది తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొని కనులు విందుగా వేడుకలను వీక్షించారు. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు నిర్వహించిన 35 డాన్స్ ప్రోగ్రాం అందరినీ ఆకట్టుకుంది. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమో అందజేశారు. తదుపరి ప్రస్తుత 500మంది విద్యార్థులకు, పూర్వ విద్యార్థులు 500 మందికి గోల్డ్ మెడల్స్ అండ్ సిల్వర్ మెడల్స్ ను సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులు, కరెస్పాండెంట్ సిబి శేషు మాట్లాడుతూ చదువు అనేది లక్ష్యంతో ముందుకు వెళ్ళినప్పుడే భవిష్యత్తులో బంగారు బాట వేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి తాళలేక విద్యార్థిని ఆత్మహత్య..



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైయస్సార్ కాలనీలో నివాసముంటున్న చింతా చిదంబరయ్య కుమార్తె చింత రాజేశ్వరి (21) ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సందర్భంగా తండ్రి చిదంబరయ్య, తల్లి శారద మాట్లాడుతూ మా కుమార్తె చింతా రాజేశ్వరి గత కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతూ ఉండేదని, శనివారం అర్ధరాత్రి సమయంలో తాను మా ఇంట్లోనే ఉరి వేసుకొని మరణించడం జరిగిందని తెలిపారు. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వారు తెలిపారు. మా కుమార్తె పుట్టపర్తి లోని సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతోందని తెలిపారు. ఈ ప్రకారంగా టూటౌన్ పోలీసు లకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అనుమతి లేని పాలిటెక్నిక్, ఏపీ ఆర్జేసీ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

**– పిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎవి చంద్ర**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా హిందూపురం, పెనుకొండ, గోరంట్ల ప్రాంతాలలో ప్రయివేట్ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో అనుమతి లేకున్నా పాలటెక్నిక్, ఏపీఆర్ జీసి కోచింగ్ సెంటర్లు నిర్వహిం చడం జరుగుతుంది అన్నారు. ఈ కోచింగ్ సెంటర్ల నిర్వకులు నెలరోజులు శిక్షణ కొరకు ఒక్కొక్క విద్యార్థి వద్ద నుండి మూడు వేల నుండి ఐదు వేల రూపాయలు వసులు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకున్నా నిర్వహిస్తున్నారు. విద్యార్థుల డేటా మొత్తం సేకరించి ప్రయివేట్ పాలిటెక్నీకల్ కాలేజీ యాజమాన్యాలకు ఇచ్చి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేకున్నా స్కూల్స్, జూనియర్ కాలేజిలలో కోచింగ్ నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోని అలాంటి విద్యాసంస్థల యొక్క ప్రభుత్వ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు.

# వైకుంఠ సమారాధనకు వచ్చి విగతుడయ్యాడు



**మడకశిర మేజర్ న్యూస్:** బంధువుల వైకుంఠ సమారా ధకు వచ్చి రోడ్డు ప్రమాదంలో విగతజీవుడైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఏఎస్ఐ బ్రహ్మానంద రెడ్డి తెలిపిన మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మడకశిర నియోజ కవర్గంకు సరిహద్దును ఉంటున్న కర్నాటక రాష్ట్రం చెళ్ళకెర తాలుకా గౌరిపురంకు చెందిన శంకర్, బంధువు వన్నూరప్ప తో కలిసి మడకశిరకు మండలం అనుకొనే వున్న కర్నాటక ప్రాంతం రాజవంతి గ్రామంలో బంధువు వైకుంఠ సమారా ధనకు ద్విచక్రవా హనం (టీవీఎస్ ఎక్సెల్ సూపర్ ) లో ఆదివారం బయలు దేరి వెళ్లారన్నారు. సాయంత్రం కార్యక్రమాన్ని ముగించుకొని తిరుగు ప్రయాణంలో రొద్దం మండలం రొప్పాల కు బయలుదేరాని చెప్పారు. మార్గమధ్య మడకశిర మండలం ఏ ఆర్ రొప్పం గ్రామ మలుపు వద్దకు రాగానే చౌకధర సబ్సిడీ బియ్యం సరాఫరా చేస్తున్న లారీ ద్విచక్రవాహన్ని ఢీ కొట్టిందన్నారు. ఈ ఘటనలో శంకర్ (48) ఘటన స్థలిలోనే చనిపోగా, తీవ్ర గాయాల పాలైన వన్నూరప్ప ను చికిత్స నిమిత్తం 108 లో తరలించా మని తెలిపారు. ప్రమాదానికి కారణం అయిన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడని మొత్తం మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.



## పల్లె సమక్షంలో టీడీపీలో చేరిక..

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని కురు మాలకు చెందిన 20 మంది మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను మెచ్చి, పల్లె రఘునాథరెడ్డి మీద నమ్మకంతో తెలుగు దేశం పార్టీలో చేరుతు న్నట్లు వారు తెలియ జేశారు. ఈ సందర్భం గా పల్లె మాట్లాడుతూ కొత్త పాత తేడా లేకుం డా అందరికీ పార్టీలో సముచిత స్థానం లభిస్తుంది. ప్రతి ఒక్కరూ కష్టపడి తెలుగుదేశం పార్టీ గెలుపు కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఓబులేసు మాజీ సర్పంచ్, ఓబుళపతి డీలర్, భరత్, వెంకట రమణ, కే మంజుల, నారాయణప్ప, గంగాదేవి, కళావతి, సాలెమ్మ, భాగ్యమ్మ, లక్ష్మీనరసమ్మ, రమణమ్మ, ఏస్.గం గాద్రి, మహబూబ్ బాషా, పి శ్రీరాములు, కే.గంగాధర్, ఎస్.లక్ష్మీ నారాయణ, ప్రశాంత్ నాయక్ తదితరులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్ర మంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గుండుమల



మడకశిర మేజర్ న్యూస్ : పార్టీ సీనియర్ నాయకుడు, ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజక వర్గ సమన్వయకర్త మండలం పరిధిలోని చందకచర్ల పంచా యతీకి చెందిన మృతుడు స్వగ్రామం మరువపల్లి గ్రామానికి చెందిన యూనిట్ ఇన్చార్జి వెంకటాద్రి తండ్రి మృతుడు దాసప్ప (106) ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా మృతుడు దాస ప్ప భౌతికయాంపై పూలమా లవేసి నివాళులర్పించి బాది త కుటుంబాన్ని పరామర్శించారు. ఈయనవెంటమండల కన్వీనర్ లక్ష్మీనారాయణ , క్లస్టర్ ఇంచార్జ్ కళ్ళుమరి నాగరాజు , చంద్రకచర్ల క్రిష్ట, నరశింహ రెడ్డి, రామకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాలలో శ్రీ జ్ఞానసాయి స్కూల్ విజయదుందుభి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సాయి విద్యాని కేతన్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ విద్యా ర్థులు ఆదివారం ప్రకటించిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితా లలో విజయడంక మ్రోగించారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అకాడ మిక్ సిలబస్ తో పాటు, సైనిక్ స్కూల్, నవోదయ ప్రవేశ పరీక్ష కు సంబంధించిన సిల బస్ ను కూడా





ప్రత్యేక క్లాసులు నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరిగిం దన్నారు. శిక్షణ తీసు కున్న 10 మంది విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులు అర్హత సాధించారని కరస్పాండెంట్ క్రిష్ణ మోహన్ రెడ్డి తెలి పారు. కరస్పాండెంట్ క్రిష్ణమోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పుర ప్రముఖులు అభినందిం చారు.

### నవోదయకు వశిష్ట స్కూల్ విద్యార్థిని ఎంపిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: స్థానిక వశిష్ట ఇంగ్లీష్ మీడియం ఐదవ తరగతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న జనవరి నెలలో జరిగిన నవోదయ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధిం చింది. ఇందుకుగాను పాఠశాల కరస్పాం డెంట్ పిట్టా శివశంకర్ రెడ్డి విద్యార్థినిని అభినందించారు. అలాగే పాఠశాల సిబ్బంది విద్యార్థిని తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు చక్కని క్రమశిక్షణ, సులువైన నైపుణ్యత, అందించి విద్యార్థులకు నిరంత రము తోడ్పాటుగా సౌకర్యాలు కల్పిస్తా మన్నారు.



# ఎమ్మెల్యే దుద్దుకుంట సమక్షంలో వైసీపీలో చేరిక

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు పంచా యతీ గొల్లపల్లి గ్రామం లో ఆదివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో టిడిపికి చెందిన 50 కుటుంబా ల వారు టిడిపిని వీడి వైసిపి లో చేరారు. వారికి ఎమ్మెల్యే వైసిపి కండువాలు వేసి సాధా రంగా ఆహ్వానించారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి తా ము వైసీపీలో చేరుతు న్నామని పార్టీలో చేరినవారు తమ అభి ప్రాయా న్ని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర అభివృద్ధి జగ న్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, అందరూ 2024లో జరిగే సార్వ త్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో జగన్మోహన్ రెడ్డిని, మీ బిడ్డ శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గతంలో ఏ పార్టీ చేయని విధంగా జగన్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. టిడిపి మోసపూరిత మాటలకు నమ్మి మోసపోకూడదని గుర్తు చేశారు. జగన్మో హన్ రెడ్డి అధికారం లోకి వస్తే అందరికీ పార దర్శకంగా ప్రభుత్వ సంక్షేమ



పథకాలు అందుతాయి అన్నారు. అంతకు ముందు నాయకులు, కార్యక ర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో, కన్వీనర్ మద్దే రాజు నాయుడు స్థానిక సర్పంచ్ చిట్వేల్, బాబా ఫక్రుద్దీన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జడ్పి టిసి, దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆనంద రెడ్డి, శ్రీనివాసులు,( జగన్), తో పాటు స్థానిక నాయకులు, కార్య కర్తలు ఉన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైసిపిలోకి చేరిక

**కదిరి, మేజర్ న్యూస్ :** నల్లచెరువు మండలం సంజీవ్ పల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు సుకుమార్ చౌదరి, మధుసూదన్ చౌదరి, ఇతర కార్య కర్తలు నల్లచెరువు కు చెందిన వైసిపి సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి మండెం రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ పార్టీలోకి చేరారు. బిఎస్ మక్బూల్ అహ్మద్ వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, కదిరి ఎమ్మెల్యేగా తనను గెలిపించేం దుకు కృషి చేయాలని వారికి సూచించారు. కార్యకర్తలు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షి తులై తాము వైసీపీలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్య



దర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మీ భవిష్యత్తు బాగుండాలంటే టిడిపికి ఓటు వేయండి

**– అరాచక పాలన ను తరిమికొట్టండి – ఇంటింటా ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఈ పాలన ను తరిమి కొట్టాలని ఓటర్లకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం తలుపుల మండలంలోని గొల్లపల్లి, రెడ్డిమొల్ల పల్లి, గొందిపల్లి, బాలి రెడ్డిపల్లి గ్రామాలలో టిడిపి ఎమ్మెల్యే పార్టీ కందికుంట విస్తృతంగా ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని కొనసా గించారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు తలు పుల మండలం టిడిపి నాయకులుఆయా గ్రామాల నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన ఎమ్మెల్యేగా గెలిపిం చాలని ఓటర్లను కందికుంట అభ్యర్థిం చారు. 20 ఏళ్లుగా కదిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నానని, ప్రజా ప్రతినిధిగా ఎన్నికైతే మరింతగా సేవ చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన లో అన్ని వర్గాలు ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రంలో ఇసుక, మట్టి, ప్రభుత్వ భూములు , ఇలా అన్ని దోచుకున్నారని విమర్శించారు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలవాలని జగన్ మోహన్ రెడ్డి భావించి మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నా రని వైసీపీని ఎక్కడికి ఎక్కడ ఎండగట్టాలని సూచించారు. టిడిపి అధినేత చంద్రబాబు



ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర మళ్ళీ గాడిల్లో పడుతుందని, యువత కు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలియజేశారు. అనుభవం కలిగి న నాయకుడైన చంద్ర బాబును ముఖ్యమంత్రిగా గెలిపించు కోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సందర్భంగా అని సూపర్ సిక్స్ హామీలపై ప్రజలకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, తలుపుల మండలం నాయకులు పాల్గొన్నారు.

# 15న నిర్వహించనున్న సామూహిక వివాహాలకు పేర్లు నమోదు చేసుకోండి

**మడకశిర మేజర్ న్యూస్:** ప్రముఖ ఆధ్యాత్మిక దేవాల యలుగా పరిడవిల్లుతూ వస్తున్న మండల పరిధిలోని శ్రీ నీలకంఠేశ్వర సమూదా యల దేవాలయ ట్రస్ట్ చేర్చైన్ రఘు వీరా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గడిచిన కొద్ది సంవత్స రాలుగా నిరుపేద యువ జంటలకు నిర్వహిస్తు వస్తున్న సమూహిక వివాహలకు నెలవుగా మారింది. ఈనేపత్యంలో నే ఈఏడు కూడా శ్రీరామ నవమిని పురష్కరించుకొని 15న సామూహిక వివాహా వేడుక లు జరిపేందుకు ఆలయ కమిటి సంసిద్ధం అవుతోంది. వేడుకలను పురష్కరించుకొని 3 రోజులు పాటు శ్రీరామ నవమి మహొత్సవములు, శ్రీ సీతారాముల వారి కళ్యా ణోత్సవములు నిర్వహిస్తువస్తు న్నారు. ఈ నేపథ్యం లోనే సామూహిక వివాహం చేసుకోదలచిన నిరుపేద యువ జంటలు ఆదివారం నుండి ఏప్రిల్ 15 లోపు దేవ స్థానంలో వ్యక్తి గత పూర్తి సమాచార వివరాలను



నమోదు చేసుకోవాలని పేర్కొంది. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్‌ను 9492623700 సంప్రదించాలని కోరారు.

# టిడిపికి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా రాజీనామా

- మైనార్టీలను చంద్రబాబు మోసం చేశారు – ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసీపీలోకి చేరిక
- మీడియా సమావేశంలో మాజీ అత్తార్ చాంద్ బాషా

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ అత్తార్ చాంద్ భాషా ఆదివారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వా నికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు చంద్ర బాబుకు పంపుతు న్నట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా మాట్లాడుతూ గతంలో కదిరి నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి తెలుగుదేశం పార్టీలో చేరానని, పార్టీలో చేరిన తనకు అన్ని విధాలుగా అవమా నాలే తప్ప తగిన గుర్తింపు లభించలేదని ఆరోపించారు. గతంలో నియోజకవర్గ పరిధిలో తనపై అభిమానులు పడుతున్న ఇబ్బం దులను అధికమిం చడానికి నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను పార్టీ మారాల్సి వచ్చిందని పేర్కొ న్నారు. గతం లో మంత్రి పదవితో పాటు తగిన గుర్తింపు ను ఇస్తామని చంద్రబా బు చెప్పారని, ఆ త ర్వాత మాట తప్పిన ట్లు విమర్శించారు. ముస్లిం మైనార్టీల పట్ల చంద్రబాబుకు చిత్త శుద్ధి లేదని అందుకే టిడిపిలో కొనసాగ లేనని పేర్కొన్నారు. టిడిపిలో మైనార్టీలకు అవమానాలు తప్ప అధికారం



లేదని తీవ్రంగా ఆరోపించారు. కదిరి నియోజవర్గంలో ముస్లిం మైనార్టీలు అధికంగా ఉన్నారని, తనకు టికెట్ ఇవ్వ కుండా తనను అన్ని విధాల చంద్రబాబు అవమానపరిచినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కదిరి పట్టణంలో చంద్రబాబు ప్రజాగలం పేరుతో పర్యటించారని కనీసం తనకు సమాచారం కూడా ఇవ్వలేదని, ఇఫ్తార్ విందు సమా చారం కూడా తెలియ పరచలేదని వాపో యారు. మైనార్టీలను మోసం చేస్తున్న టిడిపిలో కొనసాగ లేనని అందుకే రాజీనా మా చేస్తున్నట్లు పేర్కొ న్నారు. అత్తర్ చాంద్ భాషా తెలుగు దేశం పార్టీకి రాజీనామా చేయడం నియోజవ ర్గంలో ఆ పార్టీకి దెబ్బేనని ఆయన వర్గీయులు పలువురు పట్టణ వాసులు పేర్కొన్నారు.

### నేడు సీఎం జగన్ సమక్షంలో వైసీపీలోకి అత్తర్ చేరిక

కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా ఆదివారం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. మేమంతా సిద్ధం పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కదిరి పర్యటనకు వస్తుండగా.. సీఎం సమ క్షంలో మాజీ ఎమ్మెల్యే అత్తరు చాంద్ భాషాతో పాటు ఆయన అనుచరులు సైతం వైసీపీలో చేరనున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ప్రకాష్‌రెడ్డి నీది సంస్కారంలేని చదువు

- 40ఏళ్లుగా మీవెంట ఉన్నవారు తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారు..
- ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు..
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు..

**చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** ప్రకాష్ రెడ్డి తానేదో గొప్ప చదువులు చదివినట్టుగా చెప్పుకుంటున్నారు కానీ.. ఆయనది సంస్కారం లేని చదువు అని మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలం బ్రాహ్మణపల్లి, ఎర్రోనిపల్లి, గంగినేపల్లి, వెల్దుర్తి, బసంపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాలకు వచ్చిన పరిటాల సునీతకు అన్నిచోట్ల ఘన స్వాగతం లభించింది. కొన్ని చోట్ల పూల వర్షం కురిపిస్తూ హారతులు పట్టారు. గత ఐదేళ్లలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నది స్థానిక నాయకులు సునీత దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చదువు ఉండి సంస్కారం లేని వ్యక్తి అని విమర్శలు చేశారు. ఎన్నికల ముందు పేద అరుపులు అరిచి.. సానుభూతి మాటలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యావని కానీ ఆ తర్వాత మీ అసలు స్వరూపం చూపించావని అన్నారు. ఈ ఐదేళ్లలో ఈరోజు వరకు గ్రామాల్లో సమస్యల గురించి పట్టించుకోకుండా ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశావని విమర్శించారు. కనీసం గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నా పరిష్కరించలేని దుస్థితిలో నువ్వు ఉన్నావన్నారు. ఎంతసేపు నువ్వు మీ సోదరులు దోచుకోవడం, మైనింగ్ లు, బెదిరింపులు వంటి వాటితోనే కాలం గడిపారని విమర్శలు చేశారు. గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ వైసీపీలో ఉన్న నాయకులు కూడా మీ వైఖరితో విసిగిపోయి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. ఇన్ని రోజులు అధికారం ఉందని మీకు పోలీసులు, రెవెన్యూ అధికారులు సహకరించాలని ఇక నీ ఆటలు సాగవన్నారు. మే 13వ తేదీన నీకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జూన్ నాలుగు తర్వాత తట్ట బుట్ట సర్దాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక తాము చెప్పినట్టుగా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఇన్ని



రోజులు ప్రజలు పడిన ఇబ్బందులకు మరో నెల రోజుల్లో ముగింపు పడనుందని సునీత అన్నారు. ప్రజలు, చదువుకున్నవారు, రైతులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరొకవైపు 52నియోజకవర్గాలనుంచి 5వేల బస్సుల్లో, ఇతర వాహనాల్లో జనాల్ని తరలించి సిద్ధం సభ నిర్వహించి వాపుని బలుపుగా చెప్పుకుంటున్నావని, మరి గత రాత్రి ఎన్నివేలమందితో జగన్ బస్సు యాత్రకు స్వాగతం పలికావో చూసుకోవాలని, కేవలం 2వందల మందితో స్వాగతం పలికి ఒక పది సెకండ్ల వీడియో ని పదే పదే చూపిస్తూ వేల సంఖ్యలో వచ్చినట్టు మీ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నావని ఎద్దేవా చేశారు.

### కనగానపల్లి మండలంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు మందల నరసింహులు, తాడిమర్రి ఆనంద్, కాటన్నగారి నాగభూషణ, కాటన్నగారి సునీల్, యర్రప్పగారి శరత్ తదితరులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు వెంకటాపురంలోని మాజీ మంత్రి పరిటాల సునీత క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

# నేడు శ్రీవారి తీర్థవాది..



**కదిరి, మేజర్ న్యూస్ :** బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం లక్ష్మీ నరసింహ స్వామి తీర్థవాది కార్యక్రమం అర్చకులు నిర్వహి స్తారు. శ్రీదేవి భూదేవి సమేతడైనా లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవమూర్తులకు బృగుతీర్థం వద్ద స్త పన తీరుమంజనం, చక్ర స్నానం చేయించి ఆలయం వద్దకు తీసు కువచ్చిన అనంతరం ఆరాధన అభిషేకం, ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమా నికి ఉభయ దారులుగా పట్టణానికి చెందిన తాయి అశ్వర్థ నారా యణ శెట్టి, తాయి ప్రభాకర్ గుప్త అండ్ సన్స్ వ్యవహరిస్తారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

- ఇఫ్తార్ విందుకు తరలిరండి – వైసిపి మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్



**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం మేమంతా సిద్ధం పేరుతో కదిరి పట్టణానికి వస్తున్నా రని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయ వంతం చేయాలని కదిరి వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి 3.30 గంటల కు కదిరి రూరల్ మండ లంలోని పట్నం వద్దకు చేరుకుంటారని అక్కడ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. సాయంత్రం ముఖ్యమంత్రి కదిరికి చేరుకుం టారని పట్టణంలోని సైదాపురం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి ముఖ్యమంత్రి జగన్ రోడ్ షో ప్రారంభిస్తారని తెలిపా రు. ఆపై పివిఆర్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ముస్లిం లు అధిక సంఖ్యలో తరలిరావా లని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని తెలియ జేశారు. ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, అధిక సంఖ్యలో తరలివచ్చే విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.

# అశ్వవాహనంపై లక్ష్మీ నరసింహస్వామి దర్శనం

**కదిరి, మేజర్ న్యూస్ :** భక్తుల కొంగుబం గారం .. పిలిస్తే పలికే దైవంగా.. భక్త కోటిని అలరిస్తూ కోరికలు తీర్చే దైవం శ్రీమత్ ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవా లలో భాగంగా ఆదివా రం రాత్రి శ్రీవారు అశ్వ వాహనంపై త్రివేదిక భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రాత్రి 8 గంటల సమయంలో ఆలయం వెలుపల ఉన్న సభ్యు ల మండపంలో శ్రీవారి అలుకోత్సవం ఆలయ ఈవో వెండి దండి శ్రీని వాసరెడ్డి దంపతులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా అశ్వ వాహనం ప్రారంభానికి ముందు శ్రీవారి అలు కోత్సవం నిర్వహించ డం ఆనవా యితీగా వస్తుంది. శ్రీవారు హఠాత్తుగా అదృశ్యం కావడంపై శ్రీవారి ఇష్టసకులు శ్రీదేవి, భూదేవి అలక పూనిన తీరును ఆచార రిత్వికులు ఏవి నరసింహచార్యులు వివిధ వర్ణాలతో అభినయిస్తూ భక్తులకు వివరించారు. అనంతరం శ్రీవారు తిరుమాడ వీధులలో విద్యుత్ కాంతుల మధ్య అశ్వ వాహనం పై విహరించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా ఆదోనికి చెందిన గండి ఉద్గావి భీమాచార్యులు, కుమారులు గండి జయసింహ, గండి విజయసింహాలు వ్యవహరించారు. కార్యక్రమం లో ఆలయ ఈవో తో పాటు అధికారు లు పాల్గొన్నారు.





## తెదేపా హయాంలోనే ముస్లింలకు పెద్దపీట : పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ హయాంలోనే ముస్లిం మైనార్టీలకు ప్రత్యేకంగా సంక్షేమ పథకా లు అందించినట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆది వారం ఒడిసిలో ముస్లిం లు ఏర్పాటు చేసిన ఆత్మీ య సమావేశానికి ఆయన హాజర య్యా రు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ జగన్ ప్రభు త్వంలో ముస్లింలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అదే తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు వారికి, రంజాన్ తోఫా, ఇచ్చి మసీదుల మరమ్మత్తులు కోసం అనేక నిధులు కేటా యించింది చంద్రబాబు మాత్ర మేనని తెలిపారు. ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసిన ఘనత కూడా టిడిపికి దక్కుతుందన్నారు. ముస్లిం సోదరులు త్వరలో జరగబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తు కు ఓటు వేసి తెలుగు దేశం పార్టీని గెలిపించ డానికి కృషి చేయాలి అన్నారు. కార్యక్రమం లో ముస్లిం మైనారిటీ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, ఆర్ఎంపీ జాకీర్ షబ్బీ ర్, ఆరిఫ్, రహమతు ల్లా, మాజీ సర్పంచ్ పొగాకు షఫీ, చాంద్ బాషా, అబ్బులు, తో పాటు పలువురు ముస్లిం మైనార్టీలు ఉన్నారు.

## బీసీల అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం

**– హిందూపురం టిడిపి ఎంపీ అభ్యర్థి పార్థసారథి**

లేపాక్షి మేజర్ న్యూస్:– తెలుగుదేశం ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని,బీసీలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే తెలుగు దేశ ప్రభుత్వం తోనే సాధ్యం అని హిందూపురం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన లేపాక్షిలో ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్లో లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జయహో బిసి సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, హిందూపురం టిడిపి పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీ వర్గాలకు అండగా నిలిచిందన్నారు. వెనుకబడిన వర్గాలైనటువంటి బీసీల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, అత్యున్నత స్థానాలను పొందారంటే దానికి కారణం ఒక్క తెలుగుదేశం పార్టీనే అని గర్వంగా చెబుతున్నాను అన్నారు. తెలుగుదేశం అధినేత నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన తర్వాతనే రాష్ట్రంలో బీసీ వర్గాలు రాజకీయ నాయకులుగా ఎదిగారని అదేవిధంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ను ఏర్పాటు చేయడమే కాక వారి అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ స్థానికేతరులను హిందూపురం అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని విమర్శిస్తున్నారన్నారు. ప్రస్తుతం హిందూపురం అసెంబ్లీ స్థానానికి బెంగళూరుకు చెందిన ఒక మహిళను, పార్లమెంట్ స్థానానికి కర్ణాటక బళ్లారికి చెందిన మరో మహిళను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఎంపిక చేసిందని, వారు స్థానికేతర్లు కాదా అని పార్థసారథి ప్రశ్నించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీలు సంయుక్తంగా, ఐక్యంగా ఎన్నికల బరిలో దిగుతున్నాయని, కచ్చితంగా జూన్ నెలలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెనుకబడిన వర్గాల వారు సమైక్యతతో ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి బలపరిచిన అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బేవినహళ్లి ఆనంద్ , సిరివరం కృష్ణప్ప,లేపాక్షి ఆనంద్ కుమార్, వెంకటేష్, కొండూరు ప్రభాకర్ రెడ్డి,మారుతి ప్రసాద్, నాగలింగారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్,ఈడిగ రమేష్, కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్, నాగరాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు రామచంద్ర, నరసింహప్ప తిమ్మారెడ్డి, చిన్న ఓబన్న,ఎన్.బి.కె మూర్తి,టిఎన్ఎస్ఎఫ్ అభి, డైరీ శ్రీరామప్ప, బయన్నపల్లి రవి, బుల్లెట్ రవి, లక్ష్మీనారాయణ, బాబావాల లతోపాటు జనసేన నాయకులు బాలాజీ ,లోకేష్ లతోపాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీకి చెందిన బీసీ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.







## ఎన్నికల వేళ.. సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా..

**– వివాదాస్పద పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవు**

**– జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా మాధ్యమాలలో పాటించాల్సిన నియమ నిబంధనలు, సూచనలపై ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ లలో తప్పుదారి పట్టించే సమాచారాన్ని గాని మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలను ఎవరూ పోస్ట్ చేయడం, ఫార్వర్డ్ చేయకూడదు అని తెలిపారు. సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంటుంది. ఎవరైనా సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ట్రోలింగ్, ఆన్లైన్ వేధింపులు, తప్పుడు వార్తల ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. వివాదస్పద పోస్టు చేస్తే ఐటీ చట్టం. ఐపీసీ సెక్షన్ 153(ఎ) కింద శిక్ష ...3 నుంచి 5 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై పలు ఈ క్రింది సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేస్తామని అన్నారు. 67 ఐటి యాక్ట్ : ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్ లకు పాల్పడితే ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధిస్తారు.

ఐ.పీ.సీ సెక్షన్ 354: ఉద్దేశపూర్వకంగా ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని వేధిస్తే నేరుగా గాని, సోషల్ మీడియా వేదికల ద్వారా గాని అదేపనిగా సంప్రదించడం, వెంట పడటం, దూషించడం, అవమానిం చడం, వేధించడం వంటివి తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించే అవకాశముంటుంది. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం లేదా రెండు వర్గాల మధ్య విద్వేషాలకు దారితీసే మరియు విద్వేషాలు సృష్టించే సమాచారాన్ని వైరల్ చేసినా... ఎన్నికల వేళ ఎవరైనా ప్రలోభపెట్టినా... ఓటర్లకు మరియు రాజకీయ పార్టీల నాయకులకు భద్రతాపరమైన ఇబ్బందులు/ సమస్యలు ఉంటే తన ఫోన్ నంబర్ 9440796800 కు లేదా జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం నంబర్ 9392918293 కు చేర వేయాలన్నారు. అంతేకాకుండా... ఓటర్లకు ఏవేని సమస్యలు ఎదురైనా, ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యల తలెత్తె అవకాశమున్నా, ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగే వీలున్నా వెంటనే తెలియజేయాలన్నారు. వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## అనుగొండపాలెంలో మాజీ మంత్రి పల్లె ఎన్నికల ప్రచారం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అమగొండ పాలెం పంచాయతీ పరిధిలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆదివారం రాగెప్పగారి పల్లి, అమగొండ పాలెం గ్రామాలలో ఇంటింటా తిరుగు తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకటించిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలవల్ల అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వివరిం చారు. టిడిపి అభ్యర్థికి పల్లె సింధూర రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. చంద్రబాబు వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని, జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని, రైతులను ఆదుకో వడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నా రు. ఈ సంద



ర్భంగా అమ్మగొం డపాలెం కు చెందిన పలు కుటుంబాలు టిడిపిలో చేరారు వారందరికీ పార్టీ కండువాళ్లను వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ సాయినాథ్, ఎన్ ప్రసాద్, డి ప్రసాద్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బొమ్మయ్య, శ్రీరామ్ రెడ్డి, అంబులెన్స్ రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బచ్పన్ పాఠశాల వార్షికోత్సవం..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** బచ్పన్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మోడీ సందీప్, డాక్టర్ హేమలత, డాక్టర్ సునీత విచ్చేశారు. వారి ప్రసంగం ద్వారా చిన్నారులు తల్లిదండ్రులు స్ఫూర్తిని పెంచారు. స్టేట్ మైనార్టీ చైర్మన్, బచ్పన్ ప్లే స్కూల్, శ్రీ సాయి అకాడమిక్ హైట్స్ స్కూల్ చైర్మన్ షాలి దాదాగాంధీ, ప్రిన్సిపల్ లక్ష్మీ సరిత రెడ్డి చేతుల మీదుగా యూకేజీ గ్రాడ్యుయేషన్ నిర్వహించి చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు, సాహసోపే తమైన తైక్వాండో




ప్రదర్శన, ఉపాధ్యాయుల సందేశాత్మక నాటిక విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రదర్శనలను ఎంతో ఉత్సాహంగా చూసి ఆనందించారు. బచ్పన్ స్కూల్ మేనేజ్మెంట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు.